

ఏర్పాట్లు పరిశీలిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

నేడు చేవెళ్లకు మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు

చేవెళ్ల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న చేవెళ్ల ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభానికి సిద్ధమైంది. హెచ్‌ఎండీఏ నిధులు రూ.6 కోట్లతో ప్రస్తుత బస్టాండ్ వెనుకభాగంలో బస్టాండ్ నిర్మించారు. పనులు పూర్తి కావడంతో హెచ్‌ఎండీఏ అధికారులు ఆర్టీసీ అధికారులకు అప్పగించనున్నారు. మంగళవారం ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్టాండ్‌ను రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత, వికారాబాద్ డీఎం అరుణ, డీఈఈ అండాలు, అధికారులు రంజిత్, రామస్వామి, పద్మ, దాస్, ప్రసాద్, వెంకటేశ్ ఉన్నారు.

మాడ్గులకు మంత్రి సీతక్క

ఆమనగల్లు: పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బుధవారం మాడ్గుల మండలంలో పర్యటించనున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. అందుగుల, ఇర్విన్, కొల్కులపల్లి గ్రామాల్లో రూ.8.60 కోట్లతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, కలెక్టర్ నారాయణ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పాల్గొంటారని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బర్డ్‌ఫ్లూ కలకలం

కోళ్లకు వైరస్.. ఆందోళనలో ప్రజలు

- భారీగా తగ్గిన చికెన్ ధర
- జనవరిలో గరిష్ఠ ధర కిలో రూ.246
- ప్రస్తుతం మార్కెట్‌లో ధర రూ.196
- 18 రోజుల్లోనే రూ.50 తగ్గుదల
- ఉమ్మడి జిల్లాలో మూతపడుతున్న పౌల్ట్రీఫామ్స్



నాన్‌వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ తినడాన్ని ఇష్టపడతారు. ఇంట్లో కూరగాయలు లేకపోయినా.. సరదాగా ఏదైనా పార్టీ చేసుకోవాలన్నా.. ఆదివారం మాంసాహారం తినాలన్నా.. కోడి కూర వండాల్సిందే. అయితే ఇప్పుడు బర్డ్‌ఫ్లూ కలకలంతో చికెన్ కొనాలన్నా.. తినాలన్నా వామ్మో అంటున్నారు. ఈ వైరస్ పౌల్ట్రీ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. రెండు రాష్ట్రాల్లోని పౌల్ట్రీ పరిశ్రమను బర్డ్‌ఫ్లూ వణికిస్తోంది. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకూ వైరస్ విస్తరిస్తున్న తరుణంలో పౌల్ట్రీఫామ్స్ ఒక్కొక్కటిగా మూత పడుతున్నాయి. జిల్లాలో 1,416 పౌల్ట్రీఫామ్స్ ఉండగా, అందులో ఇప్పటికే 20 శాతం వరకు మూత పడ్డాయి.

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ వైరస్ పౌల్ట్రీ రైతులను కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఆరోగ్యంగా ఉన్న కోళ్లు ఉన్నట్టుండి క్షణాల్లో చనిపోవడం రైతులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. సాధారణ మరణాలకు భిన్నంగా వేలాది కోళ్ల ఆకస్మాత్తుగా మృత్యువాత పడుతున్నాయి. కోళ్ల మృతి చెందుతుండటంతో ఎగుమతులు, దిగుమతులు భారీగా పడిపోయాయి. దీంతో రైతుల ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. సాధారణంగా పౌల్ట్రీఫామ్స్‌లో రోజుకు 0.05 శాతం కోళ్ల అనారోగ్యంతో చనిపోవడం సహజమే. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అంతు చిక్కని వైరస్ సోకి కోళ్ల చనిపోతున్నాయనే విషయం సోషల్ మీడియాతో జనాలకు తెలియడంతో చికెన్ తినడం మానేశారు. దీంతో చికెన్ ధరలు అమాంతం పడిపోయాయి. ఇప్పటికే ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలో అంతుచిక్కని వైరస్ కోళ్ల పరిశ్రమకు కోలుకోలేని దెబ్బ పడింది. వైరస్‌ను గుర్తించి వెంటనే నిరోధక చర్యలు చేపట్టాలని

మిగతా 7వ పేజీలో...

చికెన్ ధర రూ.లలో

తేదీ	స్కిన్‌తో	స్కిన్ లెస్
ఫిబ్రవరి..		
11	173	196
09	258	180
08	167	190
07	181	206
01	174	198
జనవరి..		
30	190	216
28	199	226
27	206	234
24	216	246

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



పక్క రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాపిస్తుండటంతో మన జిల్లాలోని పౌల్ట్రీ రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. జిల్లాలోని పశువైద్యాధికారులు ఇప్పటికే పౌల్ట్రీ రైతులను కలిసి పాంలలోని కోళ్లను పరిశీలిస్తున్నాం. కోళ్ల చనిపోయిన చోట శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపించాం. జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదని తేలింది. ఇతర వైరస్ కారణంగా కోళ్ల చనిపోతున్నట్లు గుర్తించాం. బాయిలర్ కోళ్లలోనే ప్రస్తుతం సమస్య నెలకొంది. -డాక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి

విద్యార్థులు వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

యువజన శాఖ జిల్లా అధికారి కోటానాయక్



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కోటానాయక్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద సేవా బృందం మైభారత్ ఆధ్వర్యంలో ఒక రోజు వ్యవసాయ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం శంషాబాద్ మండలంలోని గండిగూడ దగ్గర బాటీ అగ్రి ఫార్మ్‌లో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సికింద్రాబాద్ పీజీ కళాశాల మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడా సర్వీసుల శాఖ జిల్లా అధికారి కోటానాయక్ పాల్గొని మాట్లాడారు. యువత వ్యవసాయంపై ఆసక్తి కనబర్చాలని పిలుపునిచ్చారు. సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో పండించే పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. పుట్టగొడుగులు, చేపల పెంపకం, నాటు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని పేర్కొన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు బంకట్‌లాల్, రాజశేఖర్, సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ లెక్చరర్ డాక్టర్ శంకర్, సేవా బృందం సభ్యులు దుర్గా ప్రసాద్, లక్ష్మీనర్సింహ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య



డీఆర్వో సంగీతకు వినతిపత్రం ఇస్తున్న యాదయ్య

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రూ.18 కోట్ల విలువైన శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఓరుగంటి యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం డీఆర్వో సంగీతకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల ముసుగులో ఓ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధి తుర్కయంజాల్ మున్సిపాలిటీ, తుర్కయంజాల్ రెవెన్యూ, కమ్మగూడ పరిధిలోని సర్వేనంబర్ 212లో రెండు ఎకరాల శ్మశానవాటికను ఐదేళ్లుగా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికే 34 గుంటల భూమి కబ్జా చేసి అమ్ముకున్నాడని, శ్మశానవాటిక స్థలాన్ని రక్షించాలని కోరారు. త్వరలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలవనున్నట్లు తెలిపారు.

మెరిపించి.. కొనిపించి

రంగురంగు చాపలు.. రమ్యమైన చాపలు.. ఆకర్షిస్తున్న వీటిని ఓ చిరు వ్యాపారి రోడ్డుకు ఇరువైపులా అందంగా నిల్చోబెట్టి వాహనదారులను మెరిపించి మురిపించి కొనిపిస్తున్నాడు. ఈ దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ వద్ద మంగళవారం క్లిక్‌మనిపించింది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి, ఆంధ్రజ్యోతి



స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 11, (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని సత్తాచాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ హామీని సరిగా నెరవేర్చడం లేదన్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములయాదవ్ మాట్లాడారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అశోక్‌గౌడ్, నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, పున్న భిక్షపతి, ఎగ్గిడి సత్తయ్య, నర్సింహారెడ్డి, మంద పాండు, దిలీప్‌గౌడ్, గౌర ప్రభాకర్, గౌర ప్రభాకర్, దార కుమార్, సోమరాజు వెంకటేష్‌గౌడ్, భూమిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘునందన్, రవీందర్‌గౌడ్, ఎడ్ల నారాయణ, ప్రవీణ్, సురేష్, మల్లేష్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిడమర్తి రవి

అమరుల కుటుంబాలను ఆదుకోవాలి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మాదిగ అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి కోరారు. మంగళవారం శంషాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాదిగ అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇల్లు, 250 గజాల ఇంటి స్థలం అందించాలని కోరారు. మూడు దశాబ్దాల పోరాటానికి సీఎం రేవంత్‌రెడ్డి ముగింపు పలికారన్నారు. తొమ్మిది శాతం రిజర్వేషన్ హర్షణీయమని, భవిష్యత్‌లో 12 శాతం రిజర్వేషన్ చేసేందుకు సీఎం చొరవ చూపాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దగుండు శ్రీధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేశ్, నాయకులు మొహ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్‌యాదవ్, పెద్దగుండు శ్రీధర్, భాస్కర్, రమేశ్, సురేశ్, భీమ్‌రావుయాదవ్, మన్నె మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టా భూముల జోలికి రావొద్దు



ఇబ్రహీంపట్నంలో మాట్లాడుతున్న డీసీపీ సునీతారెడ్డి

- ఫ్యూచర్‌సిటీ పేరుతో భూసేకరణ ఆపాలి
- యాచారం మండల రైతులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఫ్యూచర్ సిటీ పేరుతో పట్టా భూముల సేకరణకు చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో పట్టా భూమిలిచ్చేది లేదని యాచారం మండల రైతులు తేల్చి చెప్పారు. ఇప్పటికే ఫార్మాసిటీ పేరుతో వేలాది ఎకరాలు అసైన్డ్, పట్టా భూములు తీసుకున్నారని, ఫార్మాసిటీ రద్దుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో యాచారం మండలం మేడిపల్లి, నానక్‌నగర్, కుర్మిద్ద, తాడిపర్తి గ్రామాల రైతులతో డీసీపీ సునీతారెడ్డి సమావేశమయ్యారు. బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ పేరుతో భూములు సేకరించగా, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఫార్మాసిటీని రద్దు చేసి, ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చేస్తామంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా అనేక మంది నాయకులు ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే సేకరించిన భూములుండగా మరో 2500 ఎకరాల సేకరణకు రైతులకు నోటీసులు జారీ చేయడం సరైంది కాదన్నారు. ఫ్యూచర్ సిటీపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలన్నారు. ఇప్పటికే చాలావరకు పట్టా భూములను ఆన్‌లైన్ నుంచి తొలగించారని, తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కువుల సరస్వతి, నానక్‌నగర్ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సాగు భూములను ఎట్టి పరిస్థితుల్లో సేకరించవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, అయినా ప్రభుత్వం భూసేకరణకు పూనుకోవడం సరైంది కాదన్నారు. డీసీపీ సునీతారెడ్డి మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచనల మేరకే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ కేపీవీ రాజు, హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ, యాచారం, ఇబ్రహీంపట్నం సీఐలు కృష్ణంరాజు, నర్సింహారావు, జగదీష్ పాల్గొన్నారు.

సందడిగా సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం

- కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
- తరలివస్తున్న భక్తులు



తిరుమంజన పూజలో చిన జీయర్‌స్వామి, అహోబిల జీయర్‌స్వామి, దేవనాథ జీయర్‌స్వామి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం మంగళవారం భక్తులతో సందడిగా మారింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి ప్రత్యేక్ష పర్యవేక్షణలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉదయం తీర్థగోష్ఠి పూర్తయ్యాక గరుడ సేవలో పెరుమాళ్లకు సామూహిక తిరుమంజన సేవ నిర్వహించారు. 18 మంది పెరుమాళ్లను ఒకే వేదిక మీద తిరుమంజన సేవలు జరగడం అరుదు. ఈ అద్భుత ఘటం సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో సాధ్యమైందని చిన జీయర్‌స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీ రామానుజుల వారిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తిరుమంజన సేవను భక్తులందరూ దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. సమతా కుంభ్ -2025లో రామానుజ విజ్ఞాన వేదిక కార్యక్రమం నిర్వహించారు ఇందులో దాదాపు 15 కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పదేళ్లలోపు పిల్లలు రామాయం గురించి చిన జీయర్ స్వామిని పలు ప్రశ్నలు అడిగారు. ఈ ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రాఘవులు, హైకోర్టు అడ్వకేట్ నరసింహశర్మ, మైహోం గ్రూప్ అధినేత, ఛైర్మన్ జూపల్లి రామేశ్వర్‌రావు, జగపతి రావు, అహోబిల జీయర్‌స్వామి, శ్రీ దేవనాథ జీయర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా చెన్నకేశవ రథోత్సవం

కడ్తాల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కడ్తాల్ లక్ష్మీచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండాలు, పుష్పమాల సేవ(చిన్నరథోత్సవం) ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేశ్, అర్చకులు శ్రీధర్, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వర శర్మ, వేణుగోపాల్, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ హాజీపల్లి



- ప్రపంచ బ్యాంక్ సహకారంతో తక్కువ ధరకే ఇంటర్నెట్ సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ పారిశుధ్యం సాధించి రాష్ట్రపతి చేతులమీదుగా నిర్మల్ గ్రామ పురస్కార్ అందుకున్న ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజీపల్లి గ్రామానికి మరో అరుదైన అవకాశం దక్కింది. గతంలో తాగునీటి సరఫరాకు ప్రపంచ బ్యాంక్ రూ.70 లక్షలు మంజూరు చేయగా, ప్రస్తుతం గ్రామానికి ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చింది. తక్కువ ధరతో ఇంటర్‌నెట్ సేవలు అందించేందుకు రాష్ట్రంలో నాలుగు గ్రామ పంచాయతీలను ఎంపిక చేయగా అందులో హాజీపల్లి ఒకటి.

టీవీనే కంప్యూటర్

హాజీపల్లిలో 274 ఇళ్లు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో టీవీ రీచార్జికి నెలకు రూ.300 చెల్లిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో చాలా తక్కువ ధరకు కనెక్షన్ ఇవ్వనున్నారు. నెట్ కూడా స్పీడుగా ఉంటుంది. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఉంటుంది. సదరు ఇంటర్‌నెట్ కనెక్షన్‌తో అన్ని రకాల చెల్లింపులు చేసుకోవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. టీవీ కంప్యూటర్‌గా

మిగతా 8వ పేజీలో...

సంతోషంగా ఉంది



మా ఇంటికి ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. కళాశాలలో చెప్పినవి టీవీలో ఫీడ్ చేసుకోవచ్చు. పేద కుటుంబానికి చెందిన మాలాంటి విద్యార్థులకు ఇంటర్‌నెట్ ఎంతో ఉపయోగపడుతుంది.

- సదుల రాధిక, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, హాజీపల్లి

హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు

మర్పల్లి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): 2024 డిసెంబరు 27న మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో నిందితులకు జీవిత కారాగార శిక్ష, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయాధికారి డాక్టర్ సున్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తీర్పు చెప్పారని మర్పల్లి ఎస్సై సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఘనపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల సంగమ్మ వలస పోయి ఇస్నాపూర్‌లో ఉంటోంది. గత డిసెంబరు 27న తన బావ పట్లోళ్ల మల్శెట్టి చనిపోవడంతో అంత్యక్రియల కోసం ఘనపూర్‌కు వెళ్లింది. అంత్యక్రియల అనంతరం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు మంట కాపుకోసాగారు. గత సంవత్సరం అమృతం పటేల్ హత్య విషయాన్ని మనసులో ఉంచుకొని గ్రామస్థులు పట్లోళ్ల శ్రీను, మల్లేశం, సలీం, శివయ్య పటేల్‌లు.. సంగమ్మ ఇంటికొచ్చి ఆమె చిన్న కుమారుడు పట్లోళ్ల సురేశ్‌ను ఇంట్లోంచి బయటకు లాగి కత్తులు, రాళ్లతో దాడి చేసి చంపేశారు. ఈ ఘటనపై అప్పట్లో ఎస్సై అరుణ్‌కుమార్ కేసు నమోదు చేశారు. మోమిన్‌పేట్ సీఐ ఏవీ. రంగ కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్‌ను సమర్పించారు. వాదోపవాదాలు విన్న జిల్లా సెషన్స్ జడ్జి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఎ-1 పట్లోళ్ల శ్రీనివాస్, ఎ-2 మల్లేశం, ఎ-3 సలీం, ఎ-4 శివయ్యపటేల్‌కు జీవిత కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.వేయి జరిమాన, నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో ఆరునెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనలో నిందితులకు శిక్ష పడేలా పనిచేసిన పీపీలు సుధాకర్‌రెడ్డి, రవికుమార్, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, ఐఓలు అప్పటి మర్పల్లి ఎస్సై అరుణ్‌కుమార్, మోమిన్‌పేట్ సీఐ ఏవీ రంగ, ప్రస్తుత ఎస్సై సురేశ్, సీఐ నవీన్‌కుమార్, అదనపు సీడీవోలు శ్రీశైలం, బ్రీఫింగ్ ఆఫీసర్ వీరన్నలను జిల్లా ఎస్పీ అభినందించారు.

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్- అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీరాములు 70 - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ
అంజలి ఎ/సి - సికింద్రాబాద్	సాయిరంగ 70 - మియాపూర్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
ఆరాధన 70 ఎ/సి - తార్నాక	మరియు
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	మీ అభిమాన థియేటర్లలో

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఆర్.కె. - బంజారాహిల్స్	అట్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ	జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్2 - వరంగల్	సినిమాస్ - ఆర్మూర్	శివసాయి 70ఎంఎం - విజా	తిరుమల థియేటర్ - ములుగు
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	రాఘవేంద్ర 70 - మక్తల్	వెంకటేశ్వర థియేటర్ - కోదాడ
శ్రీనివాస - కరీంనగర్	వెంకటేశ్వర 70 - వనపర్తి	విజయ డీలక్స్ - పరకాల	వెంకటేశ్వర థియేటర్ - బాన్సువాడ
గీతా - నిజామాబాద్	భవాని 70 - కొత్తకోట	తిరుమల థియేటర్ - గజ్వేల్	మరియు
వేణుమాల్- నిజామాబాద్	హరిహర క.మం - జమ్మికుంట	శాంతి థియేటర్ - మద్రిపెద	మీ అభిమాన థియేటర్లలో
GHR కాంప్లెక్స్ - కోదాడ	వెంకటేశ్వర 70 - తిరుమలగిరి		

DEEPA ARTS

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | పద్మావతి వెంకట రమణ - కాచిగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ | తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	షా షహెన్‌షా - చింతల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	జె.పి.సినిమాస్ - చందానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	టివోలి - సికింద్రాబాద్
ఏషియన్ రాధిక - కాప్రా	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	

GLOBAL CINEMAS RELEASE

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినీ ప్లానెట్ - కొంపల్లి	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఏషియన్ రాధిక - కాప్రా	ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ప్రిస్మ్ మాల్ - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
షా షహెన్‌షా - చింతల్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జె.పి.సినిమాస్ - చందానగర్	జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
	మంత్రామాల్- అత్తాపూర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి

BLOCKBUSTER LOVE TSUNAMI



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	రామకృష్ణ 70 - అబిడ్స్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ - మియాపూర్	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	సూపర్ 70 - బాలాపూర్	స్వప్న 70ఎంఎం - కాటెదాన్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	సంగీత - ఆర్.సి.పురం	విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్	యాదగిరి - సంతోష్‌నగర్	సంతోష్ - ఇబ్రహీంపట్నం
తారకరామ - కాచిగూడ	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సంపూర్ణ 70 - వనస్థలిపురం	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	ముకుంద్ 70 - మేడ్చల్
విమల్ - బాలానగర్	తాళ్లూరి 70 - ఇసిఐఎల్	సాయిపూజ 70 - సూరారం
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి	వైజయంతి 70 - నాచారం	వెంకటసాయి 70 - కీసర
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	శివశక్తి 70 - కాప్రా	శ్రీకృష్ణ 70 - అలియాబాద్
BR హైటెక్ - మాదాపూర్	శ్రీదేవి 70 - చిలకలగూడ	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	జగదాంబ 70 - ఘట్‌కేసర్	రాఘవేంద్ర 70 - బీబీనగర్
శ్రీరాములు 70- మూసాపేట్	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	శెట్టి సినిమాస్ - నారపల్లి
ఈశ్వర్ - అత్తాపూర్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	వెంకటేశ్వర - గుమ్మడిదల

హిందీ వర్షన్
మెట్రో 70ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర

GEETHA FILM DISTRIBUTORS



ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 9.55,12.55,3.55,7.00,7.50,10.00,10.45	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.35,4.40,7.45,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.35,4.40,7.10,7.45,10.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,9.40,9.55,10.10,1.15,1.15,4.20,4.20,7.25,7.30,7.40,10.35,10.45	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.20,1.25,4.30,7.35,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,10.55,1.45,2.25,4.35,7.25,7.55,10.15,10.45	ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.30,4.30,7.30,10.35
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,1.25,4.30,7.35,10.40	అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,10.40,1.45,4.50,7.55,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.50,1.45,4.40,7.35,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,1.25,4.30,7.35,10.40	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,2.05,4.10,7.15,7.55,10.20,11.00	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,1.20,4.30,7.40,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.30,7.30,10.35
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50,1.55,4.10,7.15,7.55,10.20,11.00	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.20,4.30,7.40,10.50	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.00,1.05,4.10,7.15,10.20,11.00	సినీటౌన్ - మియాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.15,4.15,7.15,10.15
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 10.40,1.45,4.50,7.55,11.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.30,10.40	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.40,4.40,7.40,10.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.45,4.50,7.55,11.00	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.30,4.30,7.30,10.30,11.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.45,9.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.40,1.45,4.50,7.55,11.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,9.00,11.00,1.30,2.00,5.00,8.00,10.30,10.55	షా షహెన్‌షా - చింతల్ 11.00,2.30,6.00,9.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.25,4.30,7.35,10.40	స్కై మాల్ - సనత్‌నగర్ 10.00,1.00,4.00,7.00,10.00,10.55	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00,9.15
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.05,4.10,7.15,7.55,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.25,1.25,4.35,7.45,10.55	టివోలి - సికింద్రాబాద్ 7.30,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,1.10,4.20,7.30,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 10.20,1.35,4.45,8.00,11.15	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.15,1.20,5.00,7.30,8.05,10.35,11.10
గలేరియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40	టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.00,10.15,10.20,1.10,1.30,4.20,4.40,7.30,7.50,10.40,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.30,4.30,7.30,10.30
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,11.00,1.30,4.35,5.00,7.40,10.45	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,4.30,7.30,10.30
	సుధా - శాలిబండ 11.00,1.55,5.00,8.05,11.10	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,11.00,1.00,4.00,5.00,7.00,8.00,10.00,11.00
		వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.00,6.00,9.15

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.15

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20am	సినిమాస్ - బాలానగర్ 4.50pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.20pm	సినిమాస్ - చందానగర్ 1.50pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm	ఎస్ 2 సినిమాస్ - వరంగల్ 4.40pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.50pm	వేణు మాల్ - నిజామాబాద్ 7.55pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am	సినిమాస్ - ఆర్మూర్ 7.40pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm	మిరాజ్ సినిమాస్ - రాయచూర్ 4.50pm

KPS ఆదిత్య 70 - ఖమ్మం | వెంకటేశ్వర 70 - కరీంనగర్ | ప్రియా 35 - కామారెడ్డి

SRI LAKSHMI PICTURES 9885291789 / 9701690444

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

సినీ ప్లానెట్ - కొంపల్లి	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జె.పి.సినిమాస్ - చందానగర్	ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎం.పి మాల్ - కాచిగూడ
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
ఆర్.కె. - బంజారాహిల్స్	అట్రియమ్ - గచ్చిబౌలి	సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
ఎస్2 - వరంగల్	గీతా - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ	వేణుమాల్- నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్	GHR కాంప్లెక్స్- కోదాడ	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI JYOTHI CREATIONS THRO RAJA RAJESHWARI FILMS 7702777715/9030161717


విజయవంతమైన 5వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.30,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.35,5.15,7.50,10.30	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.00,2.00,5.00,8.00,11.00	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.20,1.00,4.05,7.10,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.30,4.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.35,1.35,7.20,10.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,7.55,10.55	సినీటౌన్ - మియాపూర్ 2.00,5.00,8.00,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00,2.00,5.00,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.55,7.55,10.55	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,5.00,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30,7.30,10.30	మంత్రామాల్- అత్తాపూర్ 11.00,1.55,4.55,7.55,10.55	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.20,7.45,10.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.00,4.00,7.00,10.00	సుధా - శాలిబండ 1.55,8.10,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,8.00,10.00
గలేరియా - పంజాగుట్ట 10.00,1.00,4.00,7.00,10.00	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,1.55,4.55,7.55,10.55	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,12.00,5.30,7.00,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35,1.35,7.20,10.20	టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.00,11.00,1.55,4.25,4.55,7.55,10.55	స్కైమాల్ - సనత్‌నగర్ 1.30,5.00,7.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.10,4.10,7.10,10.10	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.55,1.55,4.45,7.25,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.45,7.40,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.00,4.00,7.00,10.00	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.20,4.20,7.20,10.20
ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,2.10,7.40,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.45,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.15
అట్రియమ్ - గచ్చిబౌలి 11.05,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.45,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.45
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.10,7.30,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 10.50,1.35,7.30,10.20	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 11.15,11.25,2.30,6.15,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.30,10.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.45,7.35,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,4.45,7.45,10.45
ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,4.30,7.30,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,4.35,7.30,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,2.00,5.00,8.00,11.00	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,5.00,8.00,11.00	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45,2.05,4.55,7.55,10.55
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	సుష్మ70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00



PRASADS: LARGE SCREEN - NTR GARDENS | PRASADS MULTIPLEX - NTR GARDENS | AMB CINEMAS - GACHIBOWLI **PVR - INOX CINEMAS:** - NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD | INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERA- BAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARAHILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | **MIRAJ CINEMAS :** SHALINI SHIVANI - DILSUKHNAGAR | CENTRAL MALL - BALANAGAR | JP CINEMAS - CHANDANAGAR | CINETOWN - MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI | **CINEPOLIS:** MANJEERA MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY | SUDHA - SHALIBANDA | **ASIAN CINEMAS:** MUKTA A2 SENSATION - KHAIRTABAD | CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MUKTA A2 MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | GPR - KUKATPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | CINEMART - R.C.PURAM | CINETOWN INDRA / NAGENDRA - KARMANGHAT | ASR SWAPNA CINEMAS - KATEDAN | TIVOLI CINEMAS - SEC'BAD | APARNA CINEMAS - NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | PLATINUM MOVIE TIME - GACHIBOWLI | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - MOULALI | MOVIE TIMES SKYMALL - SANATHNAGAR | BVK VIJAYALAXMI - L.B.NAGAR



(టికెట్ ధర:- 100/-, 50/-)
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర:- 200/-) 3.05 pm	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర:- 250/-) 4.55,7.45,10.35	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ (టికెట్ ధర:- 200/-) 4.45,10.45

(అన్ని మల్టీప్లెక్స్‌ల టికెట్ ధర:- 150/-)

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00 pm	ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 8.15 pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.15 pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.35 pm	అట్రియమ్ - గచ్చిబౌలి 4.55,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00 am
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,7.25	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 8.15pm	టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.45, 7.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45,7.35	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40, 7.35	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45 am
గలేరియా - పంజాగుట్ట 10.10,2.25,4.40,7.35	ఎం.పి మాల్ - కాచిగూడ 10.15, 7.05	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,7.15,10.10
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.45, 10.40	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40, 7.45	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.15pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00,7.55,10.50	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.05, 10.10	టివోలి - సికింద్రాబాద్ 10.45, 10.50
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.45,7.35	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.05 pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.15, 4.00
		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.40,2.00,10.40

ఎక్కడి పనులు అక్కడే..!

- అర్ధంతరంగా నిలిచిన అభివృద్ధి పనులు
- నిధులు విడుదలకాక ముందుకు సాగని వైనం
- ఎనిమిదేళ్లయినా అందుబాటులోకి రాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- అరకొర వసతుల మధ్య తహసీల్దార్ కార్యాలయ నిర్వహణ
- పట్టించుకోని అధికారులు.. ఇబ్బందుల్లో ప్రజలు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ప్రజా అవసరాలను గాలికొది లేశారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో నిధులు విడుదలకాక పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సర్కారైనా పనులు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తుందని ఆశించినా ఫలితం లేకుండాపోతోంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తహసీల్దార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్, నాగార్జునసాగర్ రహదారిపై స్పాన్ మైనర్ బ్రిడ్జి పనులు ఏళ్ల తరబడిగా నిలిచిపోయాయి. విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఎనిమిదేళ్లుగా అవస్థలే..

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణాన్ని ప్రారంభించి ఎనిమిదేళ్లవుతున్నా పూర్తికాలేదు. రూ.2.25కోట్లతో 2016లో వినోబానగర్‌లో అప్పటి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కాంపౌండ్‌కు, ఫర్నిచర్‌కు మరో కోటి ఖర్చవుతుందని అంచనా. 2008 నుంచి డిగ్రీ కాలేజీని ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షిఫ్ట్ విధానంలో నడుపుతున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇంటర్, ఉదయం 11:30నుంచి సాయంత్రం 5:30గంటల వరకు డిగ్రీ తరగతులు నడుస్తున్నాయి. డిగ్రీలో 570 మంది విద్యార్థులున్నారు. డిగ్రీలో రెగ్యులర్, బీఎస్సీ లైఫ్ సైన్సెస్‌లో క్రాప్ ప్రొడక్షన్, డెయిరీ సైన్స్ వంటి కోర్సులు ఉన్నాయి. ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ల్యాబ్‌లు, లైబ్రరీకి గదుల్లేక ఒకే గదిలో రెండు ల్యాబ్‌ల చొప్పున నడుపుతున్నారు. స్టాఫ్ రూం లేదు. పరీక్షల నిర్వహణకు కష్టంగా మారింది.

పిల్లర్ల వద్దే నిలిచిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం

ఇబ్రహీంపట్నం టౌన్‌లో రూ.4.5కోట్లతో చేపట్టిన వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ పిల్లర్ల వద్దే నిలిచిపోయింది. పాత పోలీసు క్వార్టర్స్ స్థలంలో 2022 ఫిబ్రవరిలో నిర్మాణాన్ని మొదలుపెట్టినా ప్రభుత్వం నిధులు విడుదల చేయక పనులు నిలిచాయి. ప్రతి బుధవారం సంతతో అంబేద్కర్ చౌరస్తా మొదలు తహసీల్దార్ కార్యాలయం వరకు రోడ్డుకిరువైపులా వస్తుసామగ్రి, కూరగాయల వ్యాపారంతో ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. పాత పోలీస్ క్వార్టర్స్ వద్ద రూ.1.06కోట్లతో 36మడిగెలతో కూరగాయల కాంప్లెక్స్ నిర్మాణం చేసినా, అందుబాటులోకి రాలేదు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించని కారణంగా ఈ భవనాన్ని మున్సిపాలిటీకి అప్పగించడం లేదు.


అసంపూర్తిగా తహసీల్దార్ కార్యాలయ భవనం

ఏళ్లయినా పూర్తి చేయకపోతే ఎట్లా?



పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయానికి రిజిస్ట్రేషన్లు, ఇతర పనులపై వచ్చే వారు ఆరుబయటే నిల్చోవాల్సి వస్తోంది. తాగు నీరు, టాయ్‌లెట్ల సౌకర్యం కూడా లేదు. ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తిచేయకపోతే ఎట్ల? ఇప్పటికైనా అధికారులు గుర్తించి నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

- శంకర్‌నాయక్, మాజీ కౌన్సిలర్, ఇబ్రహీంపట్నం

ఒక వైపే బ్రిడ్జి నిర్మాణం పూర్తి

నాగార్జునసాగర్ రహదారి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ వద్ద చేపట్టిన స్పాన్ మైనర్ బ్రిడ్జి నిర్మాణం పనులు ఒకే వైపున పూర్తయ్యాయి. మరో వైపు పనులు చేయక ప్రమాదం పొంచి ఉంది. మూడున్నరేళ్ల క్రితం ఇబ్రహీంపట్నం చెరువు అలుగు పారి శ్రీఇందూ ఇంజినీరింగ్ కళాశాల కల్వర్టు కొట్టుకుపోయింది. ఈ రహదారిపై రెండువైపులా పది మీటర్ల వెడల్పుతో రూ.3.6కోట్లతో స్పాన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బిల్లులివ్వక రెండేళ్ల క్రితం ఓ వైపు బ్రిడ్జి స్లాబులువేసి అప్రోచర్స్ వేయలేదు. మరో కాంట్రాక్టరుతో అప్రోచర్స్ పనులు చేయించి వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఇప్పటికీ బిల్లులు రాక బ్రిడ్జి అంచనా వ్యయం రూ.5.4కోట్లకు పెరిగింది. వర్షాకాలంలో కింది వైపున వాహనాలు వెళ్లడం గగనమే.

నిలిచిన తహసీల్దార్ కార్యాలయ భవనం పనులు

మూడేళ్లకుపైగా తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నాయి. నిజాం జమానా భవనంలో కార్యాలయం కొనసాగింది. శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని కూల్చి 2022 ఫిబ్రవరిలో నిర్మాణ పనులు ప్రారంభించారు. డీఎంఎఫ్ నిధులు రూ.1.25కోట్లతో పనులు చేపట్టగా రెండు స్లాబులు పూర్తయి కొంతమేర గోడలు కట్టారు. నిధులు సరిపోక ఏడాదిన్నరగా పనులు నిలిచిపోయాయి. ఇది పూర్తవడానికి ఇంకా రూ.90లక్షలు అవసరమని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ప్రస్తుతం పక్కనే ఉన్న పంచాయతీరాజ్ అతిథి భవనంలో నడుస్తోంది. ఈ భవనం సరిపోక ఫైళ్లు నేలపైనే పెడుతున్నారు. వివిధ పనుల కోసం వచ్చేవారు ఆరుబయటే నిల్చోవాల్సి వస్తోంది.

వచ్చే ఏడాది నూతన భవనంలోకి..



డిగ్రీ కళాశాలకు పక్కా భవనం లేక ఇబ్బంది పడుతున్నం. ల్యాబ్‌ల నిర్వహణ కష్టంగా ఉంది. సరిపడా తరగతి గదులు, కనీస వసతులు లేవు. పరీక్షల నిర్వహణకూ ఇబ్బందులే. ఆట స్థలం కూడా లేదు. ఈ విషయమై ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. ఎలక్ట్రికల్ పనులు పూర్తిచేసి ప్రహరీ నిర్మాణం చేయిస్తామని చెప్పారు. పనులు పూర్తయితే వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త భవనంలోకి మారతాం.

- డాక్టర్ రాధిక, ప్రిన్సిపాల్, ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల


పిల్లర్ల దశలో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్

సౌకర్యాల్లేని ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి


డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

వికారాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మల్టీస్పెషాలిటీ పేరుతో కొనసాగుతున్న వికారాబాద్ మెడిక్యూర్, పరిగి సాధన, అలాగే సౌకర్యాల్లేని ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డీఎంహెచ్‌వోకు వినతిపత్రం ఇచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, మల్లేశ్ మాట్లాడారు. రోజుకొక ప్రైవేట్ ఆస్పత్రి పెడుతున్నారని, సౌకర్యాలు కూడా కల్పించకుండా భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. హాస్పిటళ్ల వద్ద పార్కింగ్ సౌకర్యం కూడా లేదన్నారు. ఒక ల్యాబ్‌లో చేసిన పరీక్షల రిపోర్టులు మరో హాస్పిటల్లో తీసుకోవడం లేదని తెలిపారు. వికారాబాద్‌లోని మెడిక్యూర్ ఆస్పత్రికి పార్కింగ్ లేదన్నారు. పరిగి సాధన ఆస్పత్రి ఫుట్‌పాత్‌పై ఉందన్నారు. నాయకులు రాములు, యాదయ్య, నర్సిములు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్తు


ప్రొఫెసర్లతో ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధి వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో మంగళవారం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన(పీఎంకెవీవై)లో భాగంగా 'రికగ్నిషన్ ఆఫ్ ప్రయర్ లెర్నింగ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీ రిజిస్ట్రార్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫార్మాసిస్టులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. కెరీర్ అభివృద్ధికి దోహదపడేలా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసీ డీన్ వసుధభక్తి, శంకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు దూడలు



కులకచర్ల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆవు ఒకే ఈతలో రెండు లేగ దూడలకు జన్మనిచ్చింది. కులకచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామ రైతు గొల్ల నర్సిములుకు చెందిన ఆవు మంగళవారం ఈనింది. సాధారణంగా పాడి పశువులు ఈతలో ఒక్క దూడకే జన్మనిస్తాయి. రెండు లేగ దూడలకు జన్మనివ్వడం అరుదుగా జరుగుతుంది. ఈ ఆవు పెట్టిన రెండు దూడలూ ఆరోగ్యంగా ఉన్నట్లు రైతు తెలిపాడు. స్థానికులు ఆవు వద్దకు వచ్చి దూడలను ఆసక్తిగా తిలకించారు.

విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ


భూమి పూజ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తదితరులు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్‌లో బాలుర ప్రాథమిక పాఠశాల వద్ద రూ.61లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మండలంలోని సర్కారు బడుల అభివృద్ధి, అదనపు గదుల నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జయకృష్ణ, నర్సిములు గౌడ్, వెంకట్రాములుగౌడ్, రాంచంద్రారెడ్డి, సంతోష్, కృష్ణ, మల్లికార్జున్, నర్సిములు, అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాగ్నా గంగాహారతి

తాండూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): పౌర్ణమిని పురస్కరించుకొని ఈ నెల 12న కాగ్నానది హారతిని నిర్వహిస్తున్నట్లు ధర్మ జాగారణ సమితి ప్రతినిధులు మంగళవారం తెలిపారు. కోకట్ సమీప వంతెన వద్ద సాయంత్రం 5:30కు అర్చక సంఘం ఆధ్వర్యంలో గంగా హారతి నిర్వహిస్తామన్నారు. గంగ పూజ, కాగ్నా దీపోత్సవం, మహా మంగళ హారతి కార్యక్రమాలుంటాయని తెలిపారు.

అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం


ముచ్చర్లలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం అనేక సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటోందేగానీ అభివృద్ధిపై ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారె డ్డి అన్నారు. మంగళవారం ముచ్చర్ల పంచాయతీని సందర్శించి అక్కడి వృద్ధుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వృద్ధులకు నెలకు 4వేల పించన్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సంవత్సరం పూర్తయినా పెన్షన్ పెంచకుండా వృద్ధుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. దరఖాస్తులు తీసుకున్నారు గానీ సంక్షేమ పథకాలను మంజూరు చేయడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తెచ్చారని ఆమె తెలిపారు.

లక్ష్మయ్య మరణం బీఆర్ఎస్‌కు తీరనిలోటు

ఊట్లపల్లికి చెందిన లక్ష్మయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. ఎమ్మెల్యే ఆయన మృతదేహానికి నివాళ్లర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు మహేష్ తండ్రి లక్ష్మయ్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఎమ్మెల్యేతో నాయకులు మన్నె జయేందర్, సురేందర్‌రెడ్డి, డి.చంద్రశేఖర్, ఇందిరదేవేందర్, రాములు, జి.లక్ష్మీనర్సింహారెడ్డి, టి.కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సామయ్య, దామోదర్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, దేవేందర్, వెంకటేష్‌గౌడ్, నర్సింహ, జంగయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నర్సింహ, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హైడ్రా పేరుతో ప్రభుత్వం డ్రామా..

మహేశ్వరం: ఆరు గ్యారెంటీలను పక్కనపెట్టేందుకే ప్రభుత్వం హైడ్రా పేరుతో ఆడుతోందని, రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దే అని సబితారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలకు విద్య, వైద్యం, పించన్లు, కల్యాణలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, రైతు బీమా పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు రుణమాఫీ చేయలేదన్నారు. కులగణనలో ప్రభుత్వానికి అవగాహన లేదన్నారు. హైడ్రాతో ప్రజలను భయభ్రాంతులకు గురిచే సేందుకేనా కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చిందని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, పాండు, వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, అంబయ్య, వెంకట్‌రెడ్డి, ఎం.నవీన్, ప్రభాకర్‌రెడ్డి, రాయప్ప పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

- 84 కోళ్లు, రూ.30.59లక్షల నగదు, 55 కార్లు స్వాధీనం


పోలీసుల అదుపులో పందెంరాయుళ్లు

మొయినాబాద్: ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో సాగిన కోడిపందేలు తెలంగాణకూ పాకాయి. మంగళవారం రాత్రి హైదరాబాద్ శివారులో కోడిపందాల స్థావరంపై పోలీసులు దాడిచేసి పందెంరాయుళ్లను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధి తోలుకట్ట సమీప ఫాంహౌస్‌లో మంగళవారం రాత్రి కోడిపందేలను ఏర్పాటు చేశారు. అందిన సమాచారంతో రాజేంద్రనగర్ జోన్ ఎస్వోటీ పోలీసులు, మొయినాబాద్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన వారు, హైదరాబాద్‌లో సెటిలైన వారు మొత్తం 61మంది కోళ్ల పందాల్లో పాల్గొన్నారు. ముగ్గురు పనివాళ్లు ఉన్నారు. వారి నుంచి రూ.30,59,620నగదు, 55కార్లు, 84పందెం కోళ్లు, 46కోడి కత్తులు, బెట్టింగ్ కాయిన్స్, ప్లేకార్డులను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ పరిశీలించారు. నిందితులను స్టేషన్‌కు తరలించారు. ఆంధ్రాలో కోడి పందేలు నిర్వహించే వారు చేసిన వ్యక్తులే ఇక్కడ కూడా పందాలు ఏర్పాటు చేశారు.


పంజరాల్లో ఉంచిన పందెం కోళ్లు

బర్డ్‌ఫ్లూ కలకలం

(5వ పేజీ తరువాయి)

రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వైరస్ సోకిన ఫామ్స్ నుంచి శాంపిల్‌ను ల్యాబ్‌కు పంపామని జిల్లా పశువైద్యాధికారులు చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. మాంసం ప్రియులకు చికెన్ దొరకడం కష్టమే! ప్రస్తుతం ధర తగ్గినా మార్కెట్‌లో సరిపడా దొరకని పరిస్థితి ఉంది. వైరస్‌పై పౌల్ట్రీ యజమానులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. వైరస్ ఇతర ఫామ్స్‌కు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పశువైద్యాధికారులు కోళ్ల ఫాంలను సందర్శించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

అమాంతం తగ్గిన ధర..

జనవరి 24న చికెన్ ధర స్కిన్‌తో కిలో రూ.216, స్కిన్‌లెస్ రూ.246 ఉండేది. వైరస్ భయంతో చికెన్ డిమాండ్ తగ్గడంతో ధర అమాంతం పడిపోయింది. అమ్మకాలు తగ్గి ప్రస్తుతం విత్ స్కిన్‌తో కిలో రూ.173, స్కిన్ లెస్ రూ.196 ఉంది. కేవలం 18 రోజుల్లోనే కిలోకు 50 రూపాయల చొప్పున తగ్గింది.

3,500కోళ్లు మృత్యువాత పడ్డాయి



గత 15 రోజుల నుంచి కోళ్లు చనిపోతున్నాయి. అంతుచిక్కని వైరస్‌తో ఇప్పటి వరకు 3,500కోళ్లు మృతిచెందాయి. పశువైద్యాధికారులు శాంపిల్స్ తీసుకెళ్లారు. కోళ్ల ఫాంకోసం పెట్టిన పెట్టుబడి కోల్పోయాను. సుమారురూ.4లక్షల వరకు నష్టపోయాను. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి.

- వెంకటయ్య, పౌల్ట్రీ రైతు, చిన్నతూండ్ల, యాచారం మండలం

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి


రంగరాజన్‌తో రామస్వామి, ఎమ్మెల్యే యాదయ్య తదితరులు

మొయినాబాద్ రూరల్, ఫిబ్రవరి11(ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై కొందరు మతోన్మాద శక్తులు దాడిచేయడం సిగ్గుచేటని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి డిమాండ్ చేశారు. రామస్వామి మంగళవారం చిలుకూరు వచ్చి రంగరాజన్‌ను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరైనా ఏ మతంలోనైనా ఉండొచ్చన్నారు. మతం పేరిట దాడులను ఆరికట్టేందుకు కఠినచట్టాలు రావాలన్నారు. రామస్వామితో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణచారి, అంజయ్య, మల్లేష్, రాములు ఉన్నారు.

పరామర్శించిన సునీతారెడ్డి, భీంభరత్

వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పట్నం సునీతారెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్‌లు రంగరాజన్‌ను పరామర్శించారు. దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు పురాణం వీరభద్రస్వామి, వెంకట్‌రెడ్డి, రాజు ఉన్నారు.


రంగరాజన్‌ను పరామర్శిస్తున్న నర్సింహులు

పూజారిపై దాడి దుర్మార్గ చర్య

షాద్‌నగర్ అర్బన్: చిలుకూరు ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడి దుర్మార్గ చర్య అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్రాహ్మణులను సమాజం దేవుళ్లగా భావిస్తుందని, అలాంటి వారిపై దాడి అమానుషమన్నారు. రాముడి పేరు చెప్పి దాడి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గులను ప్రభుత్వం శిక్షించాలని నర్సింహులు డిమాండ్ చేశారు. ఆయనతో కుమార్‌గౌడ్ ఉన్నారు.

అనంతగిరి ఘాట్ రోడ్డులో చిరుత

వికారాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో మంగళవారం రాత్రి చిరుత కన్పించింది. అనంతగిరి నుంచి కేరెళ్లి వెళ్లే మార్గంలో ఇటీవలే సిమెంట్ రోడ్డు వేయగా తాజాగా ఆ రోడ్డుపై అధికారులు రాకపోకలను ప్రారంభించారు. మంగళవారం రాత్రి ఘాట్ రోడ్డులో వెళ్తున్న కారుకు ముందుగా చిరుత కన్పించింది. దీంతో కారులోని వారు ఫోన్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో విషయం బయటకొచ్చింది. అయితే అనంతగిరిలో ఆ దారి గుండా వెళ్లే వారు, అనంతగిరిలోని మెడికల్ కళాశాల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు పేర్కొంటున్నారు.


అనంతగిరి ఘాట్ రోడ్డుపై కన్పించిన చిరుత

లక్ష్యంతో చదివితేనే ఫలితాలు


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డి, మహేందర్

ఆమనగల్లు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఒత్తిళ్లను అధిగమించి ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగితే ఉత్తమఫలితాలు సాధించొచ్చని టాస్క్. సీవోవో, ఐక్యత ఫౌండేషన్‌చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఆందోళన చెందకుండా శ్రద్ధతో చదివి మంచి మార్కులతో ఉత్తమ గ్రేడ్‌లు సాంచాలని సూచించారు. ఆమనగల్లులోని శ్రీలక్ష్మీగార్డెన్‌లో మంగళవారం ఫౌండేషన్ సహకారంతో ట్రస్మా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడ్గుల మండలాలకు చెందిన ప్రభుత్వ/ప్రైవేట్ పాఠశాలలకు చెందిన సుమారు 800మంది టెన్త్ విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు. పదో తరగతి విద్యార్థులకు సుంకిరెడ్డి పరీక్షల సామగ్రిని అందజేశారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, వక్త మహేందర్ గురు ఈ సందర్భంగా విద్యార్థులకు పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించేందుకు మెలకువలు సూచించారు. సబ్జెక్టుల వారీగా రోజూ రివిజన్ చేసుకోవాలని చెప్పారు. పరీక్షలు అంటే భయాన్ని వీడి ఏకాగ్రతతో చదివితే పదికి పది గ్రేడ్ సాధించొచ్చని తెలిపారు. విద్యార్థులు టీవీలు, ఫోన్లకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పరీక్షల సమయంలో సాత్విక పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. రాత్రి వేళ ఎక్కువ సమయం మేలుకోవద్దన్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానమన్నారు. పేద విద్యార్థులకు చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవోలు పాండు, చంప్లానాయక్, ట్రస్మా డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి అల్లాజీ గౌడ్, కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, మహమూద్, శివలింగం, అశోక్‌రెడ్డి, నిరంజన్, శేఖర్, సంజీవ్‌కుమార్, వెంకటేశ్, శ్రీనివాసులు, బీజు, సుధీర్‌రెడ్డి, సువర్ణ గోవర్ధన్‌రెడ్డి, జంగయ్య, మల్లేశ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు :నం.1) మెస్సర్స్ అగర్వాల్ స్టీల్స్, సర్వే నం.లు 710 నుండి 725, 11-6-27/1/ఏ, సన్‌షిప్ కాంపౌండ్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500037. నం.2) శ్రీ యోగేష్ కుమార్ అగర్వాల్, తండ్రి ఎల్ ఎన్ అగర్వాల్, నివాసం 11-6-27/1/ఏ, సన్‌షిప్ కాంపౌండ్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500037 మరియు శ్రీ యోగేష్ కుమార్ అగర్వాల్, తండ్రి ఎల్ ఎన్ అగర్వాల్, నివాసం ఇ.నం.802-603/ఎమ్/13, రోడ్ నెం.10, మిథిలా నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. నం.3) శ్రీమతి రుచి అగర్వాల్, భర్త యోగేష్ కుమార్ అగర్వాల్, నివాసం ఇ.నం.802-603/ఎమ్/13, రోడ్ నెం.10, మిథిలా నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. నం.4) శ్రీ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ తండ్రి ఎల్ ఎన్ అగర్వాల్, నివాసం 8/2/603/ఎస్/13 మరియు 14, జెహెచ్ఎమ్ ప్లాట్ నం.6, రోడ్ నం.10, మిథిలా నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 మరియు శ్రీ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ తండ్రి ఎల్ ఎన్ అగర్వాల్, నివాసం ఇ.నం.802-603/ఎమ్/13, రోడ్ నెం.10, మిథిలా నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 మరియు శ్రీ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ తండ్రి ఎల్ ఎన్ అగర్వాల్, నివాసం ఇ.నం.8-2-603/4/3, ప్లాట్ నం.13 మరియు 14, సర్వే నం.403/20, రోడ్ నం.10, మిథిలా నగర్, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లను కోరుతూ బ్యాంకు కు రావలసిన బకాయిలు ఇతర ఖర్చులు 13.12.2024 నుండి దానిపై తదనంతర వడ్డీతో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా మరియు 12.12.2024 నాటికి మొత్తం రూ.10,60,14,502/- (రూపాయలు పది కోట్ల అరవై లక్షల పద్నాలుగు వేల ఐదు వందల రెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూలు-బి : (శ్రీ ప్రవీణ్ కుమార్ అగర్వాల్ తండ్రి ఎల్ఎన్ అగర్వాల్‌కు చెందిన ఆస్తి)
రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మునిసిపాలిటీ వద్ద గల ప్లాట్ నం.6లో కవర్ చేయబడినట్టి స.నం.లు 710, 711, 715, 716, 723, 724 & 725 లలో, 31,575.27 చ.గ.లు లేదా 26,396.93 చ.మీటర్ల మొత్తం మిగిలి ఉన్నట్టి విస్తీర్ణం నుండి 1,177.00 చ.గజాలు లేదా 983.97 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: శ్రీమతి ఊర్మిళ, మెసర్స్ సన్‌సిప్ లిమిటెడ్ మరియు మెసర్స్ సోమాని ఇస్పాట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి. దక్షిణం: మెసర్స్ సన్‌సిప్ లిమిటెడ్‌కు చెందిన భూమి. తూర్పు: 50 అడుగులు, 0 అడుగుల సైడ్ ప్రతిపాదిత రోడ్. పశ్చిమం: ఏపి ట్రాన్స్‌కో. షెడ్యూలు ఆస్తి ఎన్‌హెచ్ నం.9 కి 155 అడుగుల దూరంలో ఉన్నది.

రిజర్వు ధర: రూ. 7,00,00,000/-
(రూపాయలు ఏడు కోట్లు మాత్రమే)

ఈ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
28-02-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ - అమీర్‌పేట్ శాఖ, నం.4&5, గ్రౌండ్ ఫ్లోర్, మెరిడియన్ ప్లాజా, లాల్‌బంగ్లా సమీపాన, అమీర్‌పేట, హైదరాబాద్-500016. టెలిఫోన్ నం.040-23408360, సెల్ నం.9392480199.

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతను/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ - అమీర్‌పేట్ శాఖ, నం.4&5, గ్రౌండ్ ఫ్లోర్, మెరిడియన్ ప్లాజా, లాల్‌బంగ్లా సమీపాన, అమీర్‌పేట, హైదరాబాద్ - 500016 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.040-23408360, సెల్ నం.9392480199లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ఖర్చుల కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏమేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 31.12.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

పరీక్షలు ముగిశాకే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

ఆమనగల్లు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంటర్, పదో తరగతి పరీక్షలు ముగిసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కోరారు. మంగళవారం తాజా మాజీ సర్పంచ్‌లతో కలిసి సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎన్నికల సంఘం సంయుక్త కార్యదర్శి జయసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం కద్దాలలో వారు విలేకరులతో మాట్లాడుతూ పరీక్షల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల నిర్వాహణ మూలంగా విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతిని, తీవ్ర ఒత్తిడికి లోనై నష్టపోయే అవకాశం ఉందన్నారు. జీపీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు తాజా మాజీ సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు ఏడాది కాలంగా చెల్లించకుండా ప్రభుత్వం వేదకు గురిచేస్తుందన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరుతూ వినతిపత్రం అందించినట్లు లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. ఎన్నికలకు ముందు సర్పంచ్‌ల ను ఆదుకుంటామని హామి ఇచ్చిన రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం తప్పదన్నారు.

రైతుల పేరుతో కేటీఆర్ దొంగ దీక్షలు

- అధికారం కోల్పోవడం జీర్ణించుకోలేక విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్న రామారావు
- ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన కేసీఆర్
- ప్రగతిని జీర్ణించుకోలేక విషం కక్కుతున్న కేటీఆర్, హరీశ్‌రావు
- అహంకార పోకడ వీడకపోతే బీఆర్ఎస్ భూస్థాపితం
- మీడియాతో పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలాజీ సింగ్

ఆమనగల్లు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రాచరిక, అహంకార, అరాచక, అవినీతి పాలనను సహించలేక తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించడంతో అధికారానికి దూరమైన కేటీఆర్ మతిభ్రమించి, విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని, రైతుల పేరుతో దొంగ దీక్షలు చేస్తున్నారని పీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్ ఆరోపించారు. ప్రతీది రాజకీయం చేస్తూ, ప్రభుత్వాన్ని విమర్శించడం, విష ప్రచారాల ద్వారా ప్రజలను రెచ్చగొడుతూ కేటీఆర్ రాష్ట్రాభివృద్ధికి విఘాతంగా మారారని మండిపడ్డారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో మంగళవారం ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలాజీసింగ్ మాట్లాడుతూ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారం కోల్పోయామన్న అక్కసు, కాంగ్రెస్ ప్రజా రంజక పాలన చూసి జీర్ణించుకోలేక కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించలేక ఫామ్ హౌజ్‌కే పరిమితమయ్యారని అన్నారు. ఫామ్‌హౌజ్‌లో ఉన్న కేసీఆర్‌కు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎలా కనబడుతాయన్నారు. కేటీఆర్ అహంకార పోకడలు వీడకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని బాలాజీసింగ్ హెచ్చరించారు. హరీశ్‌రావు,కేటీఆర్ ప్రతీది రాజకీయం చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో సాగుకు యోగ్యం కాని భూములకు రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీతో పాటు సాగుకు యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా కింద పెట్టుబడి సాయం రూ.12 వేలు అందిస్తుందని చెప్పారు. కేఎల్ఐ-82 కాల్వ పూర్తి చేయకుండా, భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వేదనకు గురిచేస్తే కాంగ్రెస్ పనులు పూర్తిచేయించి రైతులకు రూ.48 కోట్లు పరిహారం అందించిందన్నారు. కొడంగల్ సభలో కేటీఆర్ విచక్షణ కోల్పోయి మాట్లాడారని, రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలన్నారు. కులగణన చేపట్టి సామాజిక వర్గాల వారిగా నిధులు, రాజ్యాధికారంలో వాటా కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే ఓర్వలేని కేటీఆర్ బీసీ సదస్సు నిర్వహిస్తామనడం హస్యాస్పదమన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేక కేటీఆర్ రైతు దీక్షల పేరుతో దొంగ జపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్లలో కల్వకుర్తికి తీరని అన్యాయం చేసిన కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని ఆమనగల్లుకు వస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని అస్థిర పరుచాలన్నదే కేటీఆర్ దినచర్య అని అన్నారు. ప్రజలు తిరగబడితే బీఆర్ఎస్‌కు భూస్థాపితం తప్పదన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగన్, మానయ్య, బీచ్యానాయక్, డోకూరు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాండురంగ య్య, వస్పుల శ్రీశైలం, మిట్టపల్లి అంజ య్య, నాయకులు తదితరులున్నారు.

ఎన్నికలకు సమాయత్తం కండి

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలని బాలాజీ సింగ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. చంద్రాయన్‌పల్లి తండాకుచెందిన బీఆర్ఎస్ నాయకులు గోపాల్, శంకర్‌ల ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు బాలాజీసింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

క్రైం కార్నర్

రైలుకింద పడి వ్యక్తి మృతి

షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): రైలుకింద పడి వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని భాగ్యనగర్ కాలనీకి చెందిన షేక్ గౌస్‌పాషా(47) సీడ్స్ డిస్ట్రిబ్యూటర్‌గా పని చేసేవాడు. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని రైలు కింద పడి మృతిచెందినట్లు చెప్పారు. మృతుడు గౌస్‌కు భార్య, ఇద్దరు ఆడపిల్లలున్నారు. స్టేషన్ మాస్టర్ రావుల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ చెప్పారు.

చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



రాజు నాయక్ (ఫైల్)

కొత్తూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జేపీ దర్గా సమీపంలో ఉన్న పీర్ల చెరువులో సోమవారం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి గల్లంతైన వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యమైంది. ఫరూఖ్‌నగర్ మండలం కాళ్లగూడ తండాకు చెందిన రాజునాయక్(38) చేపల వేటకు గల్లంతైన విషయం పాఠకులకు విధితమే. పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు జరుపగా.. రాజునాయక్ మృతదేహం లభ్యమైంది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు. గాలింపులో స్థానిక తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఆర్ఐ రాంబాబు, ఎస్ఐ మురళీగౌడ్‌లు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

చేవెళ్ల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో భార్యభర్తలు గొడవపడగా.. కోపంతో భార్య ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధి కమ్మెట పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీస్‌లు, మృతుల కుటుంబసభ్యులు కథనం మేరకు.. వికారాబాద్ జిల్లాకు చెందిన బాబు, అతని భార్య అనిత(26) గతేడాది కాలంగా చేవెళ్ల మండల పరిధి శ్రీరామ అగ్రికల్చర్ పౌల్ట్రీఫామ్‌లో పని చేస్తున్నారు. సోమవారం పౌల్ట్రీఫామ్‌లో భార్యభర్తలు కుటుంబ సమస్యలతో గొడవపడి వేర్వేరు గదుల్లో పడుకున్నారు. అయితే అర్ధరాత్రి సమయంలో భార్య అనిత ఫ్యాన్‌కు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మంగళవారం ఉదయం గది నుంచి బయటకు రాకపోవడంతో భర్త బాబు వెళ్లి చూడగా భార్య ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతూ కన్పించింది. పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మూర్ఛతో వ్యక్తి మృతి

చేవెళ్ల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మద్యం తాగిన వ్యక్తికి మూర్ఛ రావడంతో మృతిచెందిన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధి అంతారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీస్‌ల కథనం మేరకు.. అంతారం గ్రామానికి చెందిన బాకారపు రమేశ్(30) గ్రామంలోనే వ్యవసాయ కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 10న కూలి పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి జన్మదిన వేడుకలకు హాజరయ్యాడు. అక్కడ మద్యం సేవించిన కొద్దిసేపటికి మూర్ఛ రావడంతో కిందపడిపోయాడు. అక్కడున్నవారు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రమేశ్ మృతిచెందాడు. పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ఒకరు మృతి

మాడ్గుల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): బైక్‌ను కారు ఢీకొట్టడంతో బైకిస్ట్ మృతిచెందిన ఘటన సోమవారం మండలంలోని అన్నేబోయినిపల్లి గేటు సమీపాన చోటుచేసుకొంది. ఎస్సై నాగరాజు కథనం మేరకు.. మాచర్ల నుంచి కారు హైదరాబాద్ వైపు వెళుతుండగా హైదరాబాద్ నుంచి మాచర్లకు బైక్‌పై రామావత్ శ్రీను (25) వస్తున్నాడు. ఈక్రమంలో సాగర్ హైవేపై అన్నేబోని పల్లి గేటు సమీపాన బైక్‌ను కారు ఢీకొనడంతో శ్రీనుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడని ఎస్సై చెప్పారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

మొయినాబాద్ రూరల్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): నేడు (బుధవారం) మండల పరిధిలోని మేడిపల్లి, వీరన్నపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చిలుకూరు సెక్షన్ విద్యుత్ అధికారి శివరామకృష్ణ తెలిపారు. రెండు గ్రామాలకు చెందిన ఫీడర్‌కు సంబంధించిన మరమ్మతుల నేపథ్యంలో అంతరాయం ఉంటుందన్నారు.

ఆమనగల్లు పరిధిలో..

ఆమనగల్లు, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు మండలంలోని మంగళపల్లి, చింతలపల్లి, మేడిగడ్డ, శంకర్‌కొండ తండాల పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకర్‌నాయక్ ప్రకటనలో తెలిపారు. ఆమనగల్లు విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం



శంకర్‌పల్లి : కల్యాణంలో పాల్గొన్న దంపతులు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మండల పరిధిలోని అంతప్పగూడలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజారులు శంకరాచారి, కేదార్‌చారి, ఆలయ ధర్మకర్త నర్సింలుగౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కేశంపేట : మేళతాళాల మధ్య ఉత్సవ మూర్తులను గుట్టపైకి తీసుకెళ్తున్న పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి వాసులు

కేశంపేట : మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గుట్టపై వెలసిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాల మధ్య గుట్టపైకి తీసుకెళ్లారు. నాలుగు రోజులపాటు ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పల్లె ఆనంద్ కుమార్, కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, చంద్రయ్య, ఉడిత్యాలా కళమ్మ, బండ మల్లేష్ యాదవ్, నిదురం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బైరంపల్లిలో మార్మోగిన శివనామస్మరణ

చౌదరిగూడ : కొందుర్గు మండలం బైరంపల్లిలో మంగళవారం శివనామస్మరణతో మారుమోగింది. గ్రామంలో గురుస్వామి కమ్మరి భూపాలచారి నేతృత్వంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసరి సత్యనారాయణ, కొండి యాదయ్య, యాదవ రెడ్డి, నర్సింలు, రామకృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్కెపల్లి గ్రామంలో మహా పడిపూజ

చేవెళ్ల : ఎన్కెపల్లిలో మహాశివుడి మహాపడిపూజ ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శివుడికి అన్నిరకాల పండ్లతో అభిషేకాలు, వివిధ రకాల పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. జంగిరెడ్డి ఆలపించిన మహాశివుడి పాటలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే రత్నం, ప్రజాప్రతినిధులు, నాయకులు, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నేడు చీకటి వేంకటేశ్వరస్వామి కల్యాణం

కందుకూరు : మండలంలోని పులిమామిడి చీకటి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు(బుధవారం) శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలకు పూర్తి ఏర్పాటు చేసినట్లు ఆలయ వేద పండితులు రాజశేఖరశర్మ, పంచాయతీ కార్యదర్శి పి.రాజుగౌడ్, నాయకులు బి.పాండు రంగారెడ్డిలు తెలిపారు. మంగళవారం గ్రామస్తులతో కలిసి కల్యాణ వేదిక ఏర్పాట్ల పనులను పరిశీలించారు.

హేతుబద్ధంగా బీసీ కులగణన : వీర్లపల్లి



ర్యాలీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు

కేశంపేట, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ధర్మ, న్యాయబద్ధ పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనకు అనుకూలంగా మద్దతు తెలిపినందుకు మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ పురవీధుల వెంట ఎమ్మెల్యే శంకర్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్‌రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గూడ వీరేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌లు డప్పు కొట్టి సంబురాలు జరుపుకున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు 70వేల కోట్లు బకాయిలు పెట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత కాంట్రాక్టర్లకు బిల్లులు రూ. 50వేల నుంచి రూ.50లక్షల వరకు బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. షాద్‌నగర్-కేశంపేట రోడ్డు మరమ్మతులకు బిల్లులు పెండింగ్‌లో ఉంటే కొంత నిధులు విడుదల చేయించి పనులు ప్రారంభించామని, ఇది కాంగ్రెస్ అభివృద్ధి మార్క్ అని తెలిపారు. మాజీ సర్పంచ్‌లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సర్పంచ్‌ల బిల్లుల కోసం ఆందోళన చేసిన విషయం గుర్తుచేశారు. కేటీఆర్ కొడంగల్ వెళ్లి ఎన్నికలు పెట్టాలని అంటున్నారే తప్ప అభివృద్ధికి ఆడగడంలేదని, ఇది కేటీఆర్‌కు తెలంగాణపై ఉన్న కమిట్‌మెంట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ యాదయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ గౌ డ్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్, రూప్లానాయక్, నాయకులు పల్లె ఆనంద్ కు మార్, సురేష్ రెడ్డి, యెన్నం శ్రీధర్‌రెడ్డి, ఇబ్ర హీం, తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ హాజీపల్లి

(5వ పేజీ తరువాయి)

మారడంతో విద్యార్థులు దీనిని అన్నివిధాల ఉపయోగించుకోవచ్చు. కనెక్షన్ ఉన్న వారితో సీఎంతోపాటు ఉన్నతాధికారులు నేరుగా మాట్లాడేందుకు అవకాశం ఉంటుంది. అలాగే గ్రామాల్లోని జంక్షన్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ నెట్‌తో అనుసంధానం చేయనున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేస్తారు.

ప్రతి ఇంటికీ డిజిటల్ సేవలు

రాష్ట్రంలో ప్రతి ఇంటికి డిజిటల్ సేవలు అందించడమే టీ ఫైబర్ లక్ష్యమని సంస్థ ఎండీ వేణుప్రసాద్ తెలిపారు. టీ ఫైబర్ నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్(టీ-ఎవోసీ) నుంచి టీ ఫైబర్ నెట్ వర్క్‌ను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 94 మండలాలు 2096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా పనులు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు మొదటి దశలో 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌లో భాగంగా తొలి దశలో మూడు గ్రామాలతోపాటు హాజీపల్లి గ్రామాన్ని ఎంపిక చేసినట్లు వేణుప్రసాద్ తెలిపారు.

నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కల్పన

ఏ-బ్లాక్ అధ్యక్షురాలిగా లావణ్య



నియామక పత్రాలు అందజేస్తున్న శ్రీజ్యోతి

మంచాల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షురాలిగా లకుమల్ల కల్పన, ఏబ్లాక్ అధ్యక్షురాలిగా దూసరి లావణ్యలు ఎన్నికయ్యారు. వీరిరువురు మంచాల మండల పరిధి ఆగాపల్లికి చెందినవారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి చేతుల మీదుగా మంగళవారం వీరు నియామక పత్రాలు అందుకున్నారు.

గీత కార్మిక సహకార సంఘం గ్రామాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

కందుకూరు,ఫిబ్రవరి 11,(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తూరు గ్రామ గీతకార్మిక సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం రాష్ట్ర సహకార సంఘం ఎలక్షన్ అథారిటీ అధికారి ఎండీ రహీమొద్దీన్ అధ్యక్షతన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నిక ఏకగ్రీవంగా కొనసాగించినట్లు రహీమొద్దీన్ తెలిపారు. అధ్యక్షుడిగా తోకల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పల్లె కృష్ణగౌడ్, డైరెక్టర్లుగా కర్నాటి పెద్ద నర్సింహగౌడ్, పి.శమంత, సభ్యులుగా పల్లె యాదయ్యగౌడ్, తోకల వెంకటయ్యగౌడ్, తోకల దశరథగౌడ్, అనేగౌని యాదయ్యగౌడ్, టి.అశోక్, కె.జంగయ్య, టి.నర్సింహ, కె.కృష్ణయ్య, కె.రవీందర్, పల్లె జనార్ధన్‌గౌడ్, ఎం.ప్రభాకర్‌గౌడ్, వీరేష్, రాజుగౌడ్, ఈశ్వర్, టి.శ్రీనివాస్, దనుంజయగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, కె.శ్రావణ్‌కుమార్‌గౌడ్, శేఖర్, అఖిల్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం



పెద్దవేడులో సీసీ రోడ్డు పనులకు నాయకులతో కలిసి భూమిపూజ చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హయాంలో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని హైతాబాద్‌లో సీఆర్ఆర్ నిధులు రూ.10 లక్షలు, పెద్దవేడులో రూ. 35 లక్షలు, నాందార్ ఖాన్‌పేట్‌లో రూ.5లక్షలు, లింగారెడ్డిగూడలో రూ.5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పకుండా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చారని అన్నారు. సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీలు పొన్న వెంకటరెడ్డి, కుమ్మరి చెన్నయ్య, మాజీ సర్పంచులు ఖాజామియాపటేల్, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నరేందర్‌రెడ్డి, లింగం, నాయకులు పీసరి వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, రాఘవేందర్, శేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, శేఖర్ కిషోర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Sri,ENJAMURI YESHWANT GOUD S/O E VIJAY GOUD**, AGE 26 YEARS , OCCUPATION : BUSINESS, R/O H NO: 5-1-129, YADAV MITHRA NAGE, ADARSH NAGAR COLONY, BANDLAGUDA JAGIR, DON BASCO NAGAR, RAJENDRA NAGAR, RANGA REDDY DIST, TELANGANA STATE, My Client M/s SHRIRAM FINNACE LTD. CHEVELLA Branch. Ranga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot No.27, Admeasuring 100.Sq.Yards, Plot No.32, Admeasuring 100.Sq.Yards. Total Admeasuring 200. Sq. Yards. survey No.62. situation in 'JOURNALIST 'at Chevella Village & Grampanchayath. Chevella Mandal, Ranga Reddy District. Telangana State. and bounded as follows:- **NORTH** :Plot No's.26 & 33, **SOUTH** :Plot No's.28 & 31,**EAST** :20 Feet Wide Road **WEST** :15 Feet Wide Road

Institution if having objections, Claims interest disputed for the .above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/-**ARVIND KULKARNI Advocate,** SANGAREDDY

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Sri, PANAMPALLI RAMULU S/O BHIMAPPA**, AGE 23 YEARS , OCCUPATION : BUSINESS, R/O H NO:4/48, RANJOL, GULBARGA, KARNATAKA, My Client M/s SHRIRAM FINNACE LTD. CHEVELLA Branch. Ranga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot No.777A/2 in survey No.129/B/4, 129/B and 129/A/4 admeasuring 200.sq.yards, situated at Indrakaran village, kandi mandal, sangareddy district. Telangana State and bounded as follows:-

NORTH : Plot No.777A/1., **SOUTH :** Teja's property.,**EAST** :Teja's property. **WEST** :33 feet wide road.

Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/-**ARVIND KULKARNI Advocate,** SANGAREDDY

టీజీసీటీఏ-2025 డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరణలో డా.రాధిక తదితరులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ)-2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగింది. ప్రిన్సిపాల్ డా.ఎస్.రాధిక చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. టీజీసీటీఏ ఉస్మానియా యూనివర్సిటీ సెక్రటరీ డా.చింత రాకేష్ భవాని మాట్లాడుతూ తమ సంఘం ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎందరో మేధావులను అందించిందటూ గుర్తుచేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బోధనా విషయంలో మార్పులు వస్తున్నాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పులిచెర్లకుంట తండాలో వెలసిన శ్రీజగదాంబమాత, సంత్ సేవాలాల్ దేవాలయ చతుర్థ వార్షికోత్సవాలను తండా వాసులు ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళలు బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్సీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, సిద్దాపూర్ మాజీ సర్పంచ్ తుల్సమ్మబాలయ్య, నాయకులు సత్తయ్య, రమేష్, రాంచందర్, నార్యానాయక్, రెడ్యానాయక్, శివచారి, నరేందర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, కడాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

చేవెళ్ల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): దేశ సేవకు జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక నాయకుడు, ఉపాధ్యాయుడు పండిట్ దీన్‌దయాళ్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దీన్‌దయాళ్ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. జిల్లా నాయకుడు అత్తెల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు చాకలి శ్రీనివాస్, జయసింహారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు క్యామ మల్లేష్ పరామర్శ



యాచారం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : గున్‌గల్ సమీపంలో సోమవారం సాయంత్రం కారు, క్రూయిజర్‌లు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేష్ ఆసుపత్రిలో పరామర్శించారు. తన కుమారుడిని చూడడానికి వెళుతూ ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాస్‌రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు గాయపడడం బాధాకరమని మల్లేష్ ఆందోళన చెందారు. ధైర్యంగా ఉండాలని మల్లేష్ శ్రీనివాస్ రెడ్డిని ఓదార్చారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కొత్తూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్లాపూర్‌లో రూ.15లక్షల 75వేలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల్‌శౌర్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డిలు ప్రారంభించారు. ఎమ్మెల్యే నిధులతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్రసాయిలు, నాయకులు బల్వంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, హరిప్రశాంత్‌రెడ్డి, చిర్రరాజు, యాదయ్య, బిచ్చం ఉన్నారు.

శేరిగూడ జెడ్పీహెచ్ఎస్‌కు వాటర్ ఫిల్టర్ బహూకరణ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి శేరిగూడ జెడ్పీహెచ్ఎస్‌కు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అల్వాల జ్యోతి వెంకట్‌రెడ్డి మంగళవారం వాటర్‌ఫిల్టర్‌ను బహూకరించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతోనే ఫిల్టర్‌ను అందజేస్తున్నట్లు దాత తెలిపారు. ఎంఈవో హీర్యానాయక్, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు మొద్దు అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సురేందర్ తదితరులున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

ఆమనగల్లు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శంకర్‌నాయక్‌ను మంగళవారం విఠాయిపల్లి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్ కార్యాలయంలో శంకర్ నాయక్‌ను బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు సత్కరించి అభినందించారు. వారిలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చంద్రునాయక్, వెంకట్ రెడ్డి, రవినాయక్, పర్వతాలు, రవీందర్ నాయక్, సాంబశివరావు, తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌లు సంఘటితం కావాలి



చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న నాయకులు

షాబాద్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు సంఘటితం కావాలని షాబాద్ ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు లింగం అన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్ ఎన్నికైన సందర్భంగా షాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో ఆయన్ను సన్మానించారు. వారు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌లు పోటీచేసి సత్తా చాటాలన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. సంఘం గౌరవాధ్యక్షులు కూర వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మాసయ్య, సంఘం నాయకులు మల్లయ్య, శ్రీనివాస్, మల్లేష్, శేఖర్, గౌరీశ్వర్, వెంకటయ్య, చంద్రయ్య, పోచయ్య, సత్యనారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

రంగరాజన్‌పై దాడి హేయం

చేవెళ్ల, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేయడం హేయమని, దుర్మార్గమని బీజేపీ జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఎంతో నియమ, నిష్టలు కలిగిన బ్రాహ్మణులు అంటే అక్షర కాలుష్య నివారకులని అన్నారు. అలాంటి పవిత్ర వృత్తి నిర్వహించే బ్రాహ్మణులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శమూర్తి అని, అలాంటి రాముడి పేరు చెప్పుకొని దాడి చేయడం క్షమించరాని నేరమన్నారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన

కేశంపేట/యాచారం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండలంలోని ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల ముసాయిదాను మండల పరిషత్ అధికారులు మంగళవారం ప్రకటించారు. ముసాయిదాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13 వరకు తెలుపాలని, 15న తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రకటిస్తామని ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు. అలాగే త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మంగళవారం యాచారం ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి విడుదల చేశారు. ఈ మేరకు మండల పరిషత్‌కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు.